


# నిర్వహణీయ ప్రయత్నాలను ముందుకు తీసుకుపోయేందుకు మరియు అడవులను రక్షించేందుకు కనోపీతో చేతులు కలిపిన ఫ్లిప్‌కార్ట్ మరియు మింత్రా

- కనోపీ యొక్క ప్యాక్ 4గుడ్ (ప్యాకేజింగ్ కోసం) మరియు కనోపీ స్టైల్ (ఫ్యాషన్ కోసం) కార్యక్రమాల కోసం సంతకాలు
- తమ ప్యాకేజింగ్, పేపర్ లేదా  మానవ తయారీ సెల్యులోజిక్ ఫైబర్స్ వినియోగంలో పురాతన మరియు అంతరించే దశలో ఉన్న అడవుల నుంచి వచ్చే ఉత్పత్తుల వినియోగాన్ని తొలగించే విధానాలు మరియు వ్యవస్థలకు మద్దతునందించడం

బెంగళూరు/వాంకోవర్, జులై 22,2021 ః భారతదేశపు,  దేశీయంగా వృద్ధి చెందిన కన్స్యూమర్ ఇంటర్నెట్ వ్యవస్థ, ఫ్లిప్‌కార్ట్ గ్రూప్‌లో భాగమైన ; భారతదేశపు దేశీయంగా వృద్ధి చెందిన ఈ–కామర్స్ మార్కెట్ ప్రాంగణం, ఫ్లిప్‌కార్ట్ మరియు భారతదేశపు సుప్రసిద్ధ ఫ్యాషన్ – లైఫ్‌స్టైల్ కేంద్రం, మింత్రా ఇప్పుడు బాధ్యతాయుతంగా  నిర్వహణీయ ప్యాకేజింగ్‌తో పాటుగా మానవ తయారీ సెల్యూలోజ్ ఫైబర్లను లాభాపేక్ష లేని పర్యావరణ సంస్థ కనోపీ భాగస్వామ్యంతో సేకరించనుంది.

వాతావరణ స్థిరత్వం నిర్వహించడం, జీవ వైవిధ్యంకాపాడటం, స్వదేశీ సంఘాల హక్కులను కాపాడటంలో ప్రపంచంలో అడవుల యొక్క పాత్రను ఫ్లిప్‌కార్ట్ మరియు మింత్రా లు గుర్తించాయి. ఈ కంపెనీలు కనోపీ యొక్క ప్యాక్ 4 గుడ్ మరియు కనోపీ స్టైల్ కార్యక్రమాలతో చేతులు కలుపడంతో పాటుగా  తమ సస్టెయినబిలిటీ కమిట్‌మెంట్‌ను సస్టెయినబల్ ప్యాకేజింగ్ మరియు మెటీరియల్ సోర్సింగ్‌కు విస్తరించాయి. ఇటీవలనే, వారు  తమ ప్యాకేజింగ్‌లో ఒక్కసారి మాత్రమే వినియోగించతగిన ప్లాస్టిక్స్ ను తొలగించడంతో పాటుగా మరింతగా విస్తరించతగిన నిర్వహణీయ ప్రత్యామ్నాయాలు

అయినటువంటి పర్యావరణ అనుకూల పేపర్ షెడ్స్ , పాలీ పౌచెస్‌ను రీసైకిల్డ్ పేపర్ బ్యాగ్స్‌తో మార్చడం, బబుల్ వ్రాప్స్‌ను కార్టన్ వేస్ట్ ష్రెడెడ్ మెటీరియల్‌తో భర్తీ చేయడం మరియు 2 ప్లై రోల్ ను వినియోగించడం వంటి చర్యలకు పూనుకుంది.

కనోపీ యొక్క ప్యాక్ 4గుడ్ (ప్యాకేజింగ్) మరియు కనోపీ స్టైల్ (ఫ్యాషన్) కార్యక్రమాల పై సంతకాలు చేసిన సంస్థలుగా ఈ రెండు ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ కంపెనీలు ఇప్పుడు అడవుల నుంచి వచ్చే ఉత్పత్తులను రక్షణీయ మార్గాలలో సేకరించడంతో పాటుగా  ముడి పదార్థాల కోసం అడవులపై ఆధారపడటం తగ్గించి ప్రత్యామ్నాయ తరువాత తరపు పరిష్కారాల వైపు మళ్లడానికి ప్రయోగాత్మక కార్యక్రమాలనూ చేపట్టనున్నాయి. ఈ నిబద్ధతలో భాగంగా ఫ్లిప్‌కార్ట్ మరియు మింత్రాలు రాబోయే మూడు సంవత్సరాల పాటు ఈ దిగువ కార్యక్రమాలపై దృష్టి కేంద్రీకరించనున్నాయి ః

- ప్యాకేజింగ్ కోసం కాగితం మరియు కాగితపు బోర్డ్ వినియోగాన్ని తగ్గించడానికి పునర్వినియోగ/పునర్వినియోగపరచతగిన షిప్పింగ్ బాక్సుల రూపకల్పన లేదా సేకరణ మార్గాలను అన్వేషించడం
- రీసైకిల్డ్, రీయూజబల్ మరియు/లేదా ఎఫ్ఎస్‌సీ ధృవీకృత పేపర్ మరియు ప్యాకేజింగ్ వినియోగాన్ని ప్రోత్సహించడం, అలాగే బాధ్యతాయుతంగా సేకరించిన మానవ సహిత సెల్యులోసిక్ ఫైబర్లను సేకరించడం
- ప్యాకేజింగ్ మెటీరియల్స్ వినియోగాన్ని గణనీయంగా తగ్గించే ఈ–కామర్స్, రవాణా, ప్రదర్శన మరియు వ్రాపింగ్ వ్యవస్థల రూపకల్పన మరియు అమలు
- ప్యాకేజింగ్‌లో రీసైకిల్డ్ మెటీరియల్స్ వినియోగం వృద్ధి చేయడం
- ఇంట్రా బిజినెస్ అప్లికేషన్స్ కోసం పునర్వినియోగించతగిన ప్యాకేజింగ్ వ్యవస్థలను వినియోగించడం
- మార్కెటింగ్, డిజిటల్ కమ్యూనికేషన్, ఎకౌటింగ్  వ్యవస్థల వినియోగం వృద్ధి చేయడం
- పరిశోధన సహా అత్యుత్తమ ప్రక్రియలను స్వీకరించడం మరియు వృద్ధి చెందుతున్న మరియు సర్క్యులర్ ఆర్థిక ఆవిష్కరణలను అమలు చేయడం
- బాధ్యతాయుతంగా సేకరించిన మానవ తయారీ సెల్యులోజిక్ ఫైబర్‌ను  రేయాన్/విస్కోస్, లియోసెల్ మరియు మోడాల్ వంటి అంతర్గత ఉత్పత్తుల వినియోగం కోసం వృద్ధి చేయడం

"భావితరపు ప్యాకేజింగ్ మరియు క్లాతింగ్  ఉత్పత్తిలో  అంతర్జాతీయంగా అగ్రగామిగా నిలిచే అసాధారణ సామర్థ్యం భారతదేశానికి ఉంది మరియు ఫ్లిప్‌కార్ట్ , మింత్రాలతో  ఈ భాగస్వామ్యం ఈ పర్యావరణ పరిరక్షణ పరిష్కారాలను అర్థవంతమైన కాలవ్యవధిలో విస్తరించేందుకు చేసే ప్రయత్నాలకు తగిన తోడ్పాటునందించనుంది" అని నికోల్ రైక్రాఫ్ట్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్–కనోపీ అన్నారు. "ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ యొక్క నాయకత్వంను మేము ప్రశంసిస్తున్నాము మరియు ఈ ప్రతిష్టాత్మక లక్ష్యాలను చేరుకోవడంలో  వారికి సహకరించేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాము" అని అన్నారు.

హేమంత్ బద్రీ, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అండ్ హెడ్ ఆఫ్ సప్లయ్ చైన్–ఫ్లిప్‌కార్ట్ మాట్లాడుతూ "దేశీయంగా అభివృద్ధి చెందిన ఈ–కామర్స్ మార్కెట్ ప్రాంగణంగా సుస్థిర పర్యావరణాన్ని సృష్టించడానికి ఫ్లిప్‌కార్ట్ కట్టుబడి ఉండటంతో పాటుగా వ్యాపార అవసరాల కోసం భరించతగిన ప్రత్యామ్నాయాలను సృష్టిస్తూ బాధ్యతాయుతంగా సేకరించడానికి కట్టుబడి ఉంది. ఈ ప్రయత్నంలో, కనోపీ స్టైల్ మరియు ప్యాక్ 4 గుడ్ కార్యక్రమాలతో చేతులు కలుపడం పట్ల మేము చాలా సంతోషంగా ఉన్నాము. తద్వారా ప్రపంచంలో అతి పురాతనమైన, అంతరించే దశలో ఉన్న అడవులను కాపాడనున్నాము. ప్యాకేజింగ్ కోసం నూతన సేకరణ మార్గాలను తెరువడానికి అనుమతించే సన్నిహిత మార్గాలను అన్వేషించేందుకు మేము ఆసక్తిగా ఎదురుచూస్తున్నాము  మరియు ఇతర కీలక కార్యాచరణ ప్రాంతాలలో ఇది మార్పులకు తోడ్పడనుండటంతో పాటుగా లాజిస్టిక్స్, మౌలిక వసతులు. ఇంధన సామర్థ్యం మరియు మరెన్నో అంశాలలో సుస్థిర కార్యక్రమాలనూ ప్రోత్సహించనుంది"అని అన్నారు.

నీతు జొత్వానీ, వైస్ ప్రెసిడెంట్ అండ్ హెడ్ ఆఫ్ సోర్సింగ్, మింత్రా మాట్లాడుతూ "సస్టెయినబిలిటీ కోసం మింత్రా కట్టుబడి ఉంది  మరియు కార్బన్ పాదముద్రికలను  తగ్గించేందుకు తోడ్పడే పరిశ్రమలో మొట్టమొదటిసారి అనతగ్గ కార్యక్రమాలను ఆరంభించడంలోనూ ముందే ఉంటుంది. అదే సమయంలో తమ మొత్తం సరఫరా శ్రేణి,తయారీ ప్రక్రియ అంతటా రీసైక్లింగ్‌ను ప్రోత్సహించడంతో పాటుగా మరింతగా పర్యావరణ అనుకూలంగా మారడమూ చేస్తుంది. కనోపీతో ఈ భాగస్వామ్యం మరియు కనోపీ స్టైల్‌ను  ఫ్యాషన్ కోసం ; ప్యాక్ 4 గుడ్‌ను ప్యాకేజింగ్ కోసం స్వీకరించడమనేది సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని మరింతగా తగ్గించడం మరియు పర్యావరణ అనుకూల ప్రక్రియలు వృద్ధి చేయాలనే మా లక్ష్యం చేరుకోవడం దిశగా మరో భారీ ముందడుగు" అని అన్నారు.

బాధ్యతాయుతమైన అటవీకరణ మరియు ప్రపంచంలో అతి పురాతనమైన, అంతరించే దశలో ఉన్న అడవుల నుంచి వస్తువులను సేకరించకపోవడం అన్నది సస్టెయినబిలిటీ దిశగా అత్యంత కీలకమైన ముందడుగు మరియు  ఈ విధానం విజయవంతంగా ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ యొక్క లక్ష్యంకు తోడ్పాటునందించనుంది. కనోపీ యొక్క మద్దతుతో, ఇది స్థిరంగా సరఫరా చైన్స్‌ను జీవితాలను ధృవీకరించే విలువ గొలుసులుగా మార్చనున్నాయి.

**Media Contacts:**


**Canopy Contact**
Mike Hudema
+1 778-989-6153
communications@canopyplanet.org

**Flipkart Contact**
Media@flipkart.com


**About Canopy**

Canopy is a not-for-profit environmental organization dedicated to protecting forests, species, and climate. Canopy has collaborated with more than 750 companies to develop cutting-edge environmental

policies that transform unsustainable supply chains, spark innovative solutions, and protect our world's remaining Ancient and Endangered Forests. Learn more at: www.canopyplanet.org

**About the Flipkart Group**

The Flipkart Group is one of India's leading digital commerce entities and includes group companies Flipkart, Myntra, Flipkart Wholesale, and Cleartrip. The Group is also a majority shareholder in PhonePe, one of the leading Payments Apps in India. Started in 2007, Flipkart has enabled millions of consumers, sellers, merchants, and small businesses to be a part of India's digital commerce revolution, with a registered customer base of more than 350 million, offering over 150 million products across 80+ categories. Our efforts to democratize commerce in India, drive access and affordability, delight customers, create lakhs of jobs in the ecosystem, and empower generations of entrepreneurs and MSMEs have inspired us to innovate on many industry firsts. Flipkart is known for pioneering services such as Cash on Delivery, No Cost EMI and easy returns – customer-centric innovations have made online shopping more accessible and affordable for millions of Indians. Together with its group companies, Flipkart is committed to transforming commerce in India through technology.